## ★ తారాగణం ★

| | | |
|---|---|---|
| నాగేశ్వరరావు | ... | రామకృష్ణ |
| రేలంగి | ... | అప్పన్న |
| సి. యస్. ఆర్. | ... | నాగభూషణం |
| గుమ్మడి | ... | ఇనస్పెక్టర్ |
| గౌరీనాథశాస్త్రి | ... | నారాయణబాబు |
| చలం | ... | గోపాల్ |
| ఎం. సి. రాఘవన్ | ... | రామదాసు |
| పేకేటి | ... | మేనేజరు |
| డా॥ శివరామకృష్ణయ్య | ... | డాక్టరు |
| గాదిరాజు కేశవరావు | ... | బన్సిలాల్ శేట్ |
| మాష్టర్ శివరాం | ... | చిన్న రామకృష్ణ |
| మాష్టర్ బాబ్జి | ... | చిన్న గోపాల్ |
| సావిత్రి | ... | రూప |
| గిరిజ | ... | తార |
| హేమలత | ... | పార్వతి |
| సీత | ... | బంగారి |
| బేబి సరస్వతి | ... | చిన్నరూప |
| బేబి కృష్ణవేణి | ... | చిన్నతార |
| నృత్యం | ... | ఇ. వి. సరోజ, బాల |
| నృత్యదర్శకుడు | ... | పసుమర్తి కృష్ణమూర్తి |

నేపథ్య సంగీతం :

ఘంటసాల, శ్రీనివాసాచారి, లీల, జిక్కి, రాణి.

సంగీతం :

ఎస్. రాజేశ్వరరావు.

## -( కథ )-

మదరాసులో నారాయణబాబు చాలా ధనవంతుడు. ఆయనకు రూపమాల, తార అను ఇద్దరు కుమార్తెలు. ఆ పిల్లలిద్దరికీ చిన్నతనంలోనే నృత్యం చెప్పించి, ఆ కళయందుండే అభిమానంచేత ఒకథియేటరు కట్టిస్తాడు. నాగభూషణం థియేటర్లో మేనేజరు. అతనికి రామకృష్ణ, గోపాల్ అను ఇద్దరు కొడుకులు. ఒకనాడు నాగభూషణం పెద్దకొడుకు రాము మెట్లమీదనుండి త్రోసివేయగా రూపకాలు విరిగిపోతుంది. ఆ కోపముతో నారాయణబాబు ఆ పిల్లవానిని తరుముకువెళ్ళి పిస్తోలుతో కాలుస్తాడు. రాము రైల్వేబ్రిడ్జిమీద పరుగెడుతూ క్రిందయేట్లో పడిపోతాడు. నాగభూషణం పోలీసురిపోర్టు యివ్వగా నారాయణబాబుమీద ఖూనీకేసు వస్తుంది. నారాయణబాబు పోలీసులకు దొరకకుండా తప్పించుకు పారిపోతాడు. ఈఅవకాశాన్ని పురస్కరించుకొని నాగభూషణం నారాయణబాబు ఆస్తిఅంతా అపహరించి లక్షాధికారౌతాడు, పసిపిల్లలైన రూప, తార దరిద్రులౌతారు. కుంటిదయిన రూప తారకు కష్టపడి చదువు చెప్పిస్తుంది. థియేటరులో చేరి నాటకాలలో వేషాలువేసి జీవిస్తూ వుంటుంది.

కలకత్తానుండి కృష్ణ అనే జేబుదొంగ మద్రాసువస్తాడు. అతడు గౌరవనీయుడుగా ప్రవర్తిస్తూ రూపయింట్లో అద్దెకుండి ఆమెను ప్రేమిస్తాడు. నాగభూషణం భార్యమెళ్ళో వజ్రాల హారం అపహరించి రూపకిస్తాడు. రూప అది ధరించి థియేటరుకు వెళ్ళగా పోలీసులు ఆమెను నిర్బంధించి నీకెలావచ్చిందని ప్రశ్నిస్తారు. కృష్ణవచ్చి తానిచ్చానని ఒప్పుకుంటాడు.

అతడు దొంగని తెలిసి రూప చాలా విచారించి అతని ముఖమింక చూడనంటుంది. కృష్ణుని పోలీసులు అరెస్టుచేయగా తప్పించుకు పారిపోయి నాగభూషణం యింట్లో దొంగతనంచేసి రెండువేల రూపాయలు డాక్టరుకు యిచ్చి తను ఉపకారం చేసినట్టు తెలియనివ్వకుండా రూపకాలు బాగుచేస్తాడు. రూప అతణ్ణి దూషించి పొమ్మంటుంది. తరువాత అతడే తనకాలు బాగుచేయించాడని తెలిసి విచారిస్తుంది.

రూపచెల్లెలు తార నాగభూషణం కొడుకు గోపాల్‌ని రహస్యంగా ప్రేమించి మోసగింపబడి గర్భవతి అవుతుంది. రూప నాగభూషణంకాళ్లు పట్టుకొని తార గోపాల్‌లకు పెళ్ళి చెయ్యమని బ్రతిమాలుతుంది. నాగభూషణం పదివేలు కట్నం కావాలంటాడు. రూప అసహాయస్థితిలోపడి దుఃఖిస్తుంది. తార ఆత్మహత్యకు ప్రయత్నిస్తుండగా కృష్ణ రక్షించి గోపాల్‌ను తెచ్చి పెళ్ళి చేస్తానని ధైర్యంచెప్తాడు. కృష్ణను పట్టుకునేందుకు పోలీసులు నాగభూషణం ఒక పన్నాగం పన్నుతారు. రూపని కృష్ణ ప్రేమించాడు కనుక రూప నాటకంలో నృత్యంచేస్తే చూడటానికి తప్పక వస్తాడని తెలిసి తలచి యెలాగో రూపను వప్పిస్తారు.

ఆ నాటకానికి కృష్ణ వస్తాడా? పోలీసులు పట్టుకుంటారా? తారా గోపాల్ లిద్దరికి పెళ్ళి అవుతుందా? రూప కృష్ణలు కలుసుకుంటారా? ఇంతకీ కృష్ణ యెవరు?

పై ప్రశ్నలకు సమాధానాలు వెండితెరపై చూడండి.

## —★ పా ట లు ★—

రాధ, కృష్ణ నృత్యం పాట (1)

రాధ : ఎందున్నావో మాధవా - ఎందున్నావో మాధవా
నందకుమారా కేశవా
బృందావనికిటు రావా దేవా – బృందావనికిటు రావా దేవా
ఎందున్నావో మాధవా

కృష్ణ : కనుగొనలేదా రాధారాణి నిను విడనాడి మనగలనా
రాధ : వనమాలి యింతజాగేలరా - యింతజాగేలరారా
కృష్ణ : నీవెనువెంటనే వున్నావుకాదా
రాధ : } అనుపమ ప్రేమా రాజ్యమిదేగా
కృష్ణ : } అనుపమ ప్రేమా రాజ్యమిదేగా
గోపికలు : విలాసముగా అలంకృతులై
విహారము సేయగ కాళిందికిపోదామే—గోవిందుని చూదామే
సుధామధుర మనోహరమే-అదే మురళీవిన్నారా
వినోదింప ప్రమోదింప ముకుందునిచేరగ పోదామే
పసితనమందే మిసిమిమీగడలు మింగుటకాదయ్యా కృష్ణయ్యా
ముందుకు రావయ్యా-వసంతములాడగ రావయ్యా
రాధ : నీ ఆటలు సాగవుతేవయ్యా-ఇటువసంతకేళికి రావయ్యా
ఇటు వసంతకేళికి రావయ్యా
కృష్ణ : గోపికలారా ఆగండి-బ్రతిమాలెద నన్నిక విడువండి
రాధ : } మురిపములేలా సరసకురారా
గోపికలు : } మోహనమురళీ గోపాల-నవమోహన మురళీ గోపాలా
నవమోహన మురళీ గోపాల
కోలాటం : రేపల్లెవాడలో గోపాలకృష్ణుడే
మాపాలి దేవుడే గోపివిలోలుడే
రేపల్లెవాడలో గోపాలకృష్ణుడే
మాపాలి దేవుడే గోపివిలోలుడే
మిలమిల మెరసే చూపు వలపుల వర్షించునే

వలపులు పర్శించునే
కలకలలాడే నవ్వుకలిమి కురిపించునే
కలకలలాడే నవ్వుకలిమి కురిపించునే
రేపల్లెవాడలో గోపాలకృష్ణుడే
మాపాలిదేవుడే గోపివిలోలుడే

## పచ్చబొట్టు పాట (2)

ఓ బావోయ్! మావోయ్-మావోయ్! బావోయ్
నాడెమైన పచ్చబొట్టు పొడిపించుకోవా-ఏం పొడవమన్నావా
ఓ బేడడబ్బులిస్తేచాలు బేరమాడుతావా
నాడెమైన పచ్చబొట్టు పొడిపించుకోవ-ఏం పొడవమన్నావా
ఓ బేడడబ్బులిస్తేచాలు బేరమాడుతావ-బావ బేరమాడుతావ
ఓ....నాయుడోరి పిల్లోడా-నామాలెట్టిన సిన్నోడా
నాయుడోరి పిల్లోడా-నామాలెట్టిన సిన్నోడా
ఎగనామాలెట్టిన సిన్నోడా
ఎందుకలానూత్తావు ముందుకిలారావోయి-ఆ ముందుకిలారావోయి
ఓ....జేబులోని డబ్బులుతీసి
ఆ ఆ జేబులోని డబ్బులు తీసి చెయ్యిచాపవేమోయి
నాడెమైన పచ్చబొట్టు పొడిపించుకోవ-ఏంపొడవమన్నావ
ఓ బేడడబ్బులిస్తేచాలు బేరమాడుతావ-బావా బేరమాడుతావా

చిలుకా గోరెంకలలో - చిరుమల్లె గుత్తులో
చిలుకా గోరెంకలో - చిరుమల్లె గుత్తులో
చెంగల్వపూవులో-దానిమ్మకాయలో
అడగండయ్యలారా-అదోయిదో మరేదైన నరేనండి
సీతారాములో-రాధాకృష్ణులో-లక్ష్మీనరసన్వామీ వీరాంజనేయులో
ఓదేవి పార్వతి సామీ గణపతీ-దేవిపార్వతీ-సామీ గణపతి
బొమ్మొడిపించుకో ఏదైమైన ఎంచుకో-ఇంకేదైన ఎంచుకో
ఓహెూ నిదురలేచి ముద్దరచూచి



నిద్దురలేచి ముద్దరచూచి నన్ను తలచుకో నాయుడుబావ
నాడెమైన పచ్చబొట్టు పొడిపించుకోవా-ఏంపొడవమన్నావా
ఓబేడడబ్బులిస్తేచాలు బేరమాడుతావ-ఇంకా బేరమాడుతావా
బావ బేరమాడుతావా మావోయ్

## రూప, తార, రామదాసు పాట (3)

రామదాసు: హరే మురారే-హే చక్రధారే-యిటు సేయమేలా
తల్లి తండ్రి గురుదైవమునీవని-నమ్మినవారికే నరకబాధలా
కృష్ణా యిదేనా లీలా
గోపాలదేవా - కాపాడరావా
గోపాలదేవా - కాపాడరావా
ఏపాపమెరుగని పసిపాపలయ్యా
ఏపాపమెరుగని పసిపాపలయ్యా-మొరాలింపరావయ్యా
కృష్ణహరే శ్రీకృష్ణహరే-కృష్ణహరే శ్రీకృష్ణహరే
కృష్ణహరే జైకృష్ణహరే-కృష్ణహరే జైకృష్ణహరే
కృష్ణహరే జైకృష్ణహరే - కృష్ణహరే జైకృష్ణహరే

అందరు: కృష్ణహరే జైకృష్ణహరే-కృష్ణహరే-జైకృష్ణహరే

రూప: ఓ! ఓ!
హరేకృష్ణ గోవిందా శౌరీ ముకుందా
కరుణాలవాలా కాంచనచేలా

రామదాసు / తార: కృష్ణహరే-జైకృష్ణహరే
కృష్ణహరే-జైకృష్ణహరే

రూప: హరిఓం

హరేకృష్ణ గోవిందా శౌరీముకుందా
కరుణాలవాలా కాంచనచేలా
పాలముంచినా కృష్ణ నీటముంచినా భారము నీదే
పాలముంచినా కృష్ణ నీటముంచినా భారమునీదే
పాలింపవయ్యా బాలకృష్ణయ్యా
మొరాలింపవయ్యా బాలకృష్ణయ్యా

అందరు: కృష్ణహరే జైకృష్ణహరే - కృష్ణహరే జైకృష్ణహరే
కృష్ణహరే జైకృష్ణహరే - కృష్ణహరే జైకృష్ణహరే
కృష్ణహరే జైకృష్ణహరే-కృష్ణహరే జైకృష్ణహరే
కృష్ణహరే జై కృష్ణహరే-కృష్ణహరే జైకృష్ణహరే

## రూప పాట (4)

ఓ....
ఓహెూ మేఘమాలా-నీలాలమేఘమాలా
చల్లగరావేలా-మెల్లగరావేలా-చల్లగరావేలా-మెల్లగరావేలా
ఈలీలా దుడుకుతనమేలా-ఈలీలా దుడుకుతనమేలా
ఊరుకోవే మేఘమాలా
ఊరుకోవే మేఘమాలా పురుముతావేలా-మెరవగానేలా
చల్లగరావేలా - మెల్లగ రావేలా
గూటిలోని రామచిలుక నిదురపోతుంది
గూటిలోన రామచిలుక నిదురపోతుంది-చిలుక బెదరిపోతుందీ
ఊరుకోవే మేఘమాలా-ఊరుకోవే మేఘమాలా
ఉరుముతావేలా-మెరవగానేలా-చల్లగరావేలా-మెల్లగరావేలా
తీయతీయని కలలుకంటూ మురిసిపోతుందీ-మైమరచిపోతుందీ
ఊరుకోవే మేఘమాలా-ఉరుముతావేలా-మెరవగానేలా
చల్లగరావేలా - మెల్లగరావేలా

## రూప పూజ పాట (5)

మురళీధరా హరేమోహనకృష్ణ-మురళీధర హరేమోహనకృష్ణ
మొరవినవా దేవా-కరుణింపరావా-మురళీధరా హరే-మోహనకృష్ణ
కనిపెంచినా తండ్రి యెడమాయెనే-మాకు యెడమాయెనే
కనిపెంచినా మాకు యెడమాయెనే-మాకు యెడమాయెనే
ఎనలేని సంపదలిటులాయెనే - కుంటిబ్రతుకాయెనే



కనరాని కష్టాలుఎదురాయెనే-కనరాని కష్టాలు యెదురాయెనే
కాపాడరారా గోపాల కృష్ణా-కాపాడరారా గోపాలకృష్ణా
మురళీధరా హరేమోహనకృష్ణా-హరేమోహనకృష్ణా
అనుదినము నిన్నే పూజింతురా-కృష్ణాపూజింతురా
మనసార నిన్నే ధ్యానింతురా-మనసార నిన్నే ధ్యానింతురా
కనికారమింతైన కనవేమిరా-కనికారమింతైన కనవేమిరా
కాపాడరారా గోపాలకృష్ణా
కాపాడరారా గోపాలకృష్ణా-మురళీధరా హరేమోహనకృష్ణా
మొరవినదేవా కరుణింపరావా-మురళీధరా హరేమోహనకృష్ణా

హరేమోహనకృష్ణా - హరేమోహనకృష్ణా
హరేమోహనకృష్ణా - హరేమోహనకృష్ణా

## కృష్ణ, రూప డ్యూయెట్ పాట (6)

కృష్ణ: ఓహెూ మేఘమాలా - నీలాలమేఘమాలా
ఓహెూ మేఘమాలా - నీలాలమేఘమాలా
చల్లగరావేలా-మెల్లగరావేలా-చల్లగరావేలా-మెల్లగరావేలా
విశీలా మేఘమాలా-నీలాల మేఘమాలా
నిదురపోయే రామచిలుకా
నిదురపోయే రామచిలుక బెదిరిపోతుందీ కల చెదిరిపోతుందీ
చల్లగరావేలా మెల్లగరావేలా
ప్రేమసీమలలో చరించే బాటసారీ ఆగవోయీ
ప్రేమసీమలలో చరించే బాటసారీ ఆగవోయీ
పరవశంలో ప్రేమగీతం పాడబోకోయీ
పరవశంలో ప్రేమగీతం పాడబోకోయీ
నిదురపోయే రామచిలుక

నిదురపోయే రామచిలుక బెదిరిపోతుందీ కల చెదిరిపోతుందీ
చల్లగరావేలా మెల్లగరావేలా
రూప: ఆశలన్ని తారకలుగా హారమొనరించీ
ఆశలన్ని తారకలుగా హారమొనరించీ ఆలంకారమొనరించీ
మాయచే మనసుదోచీ - మాయచేసి మనసుదోచీ
పారిపోవారా దొంగా పారిపోతావా
చల్లగరావేలా మెల్లగరావేలా-చల్లగరావేలా-మెల్లగరావేలా

రూప అండ్ పార్టీ జాతీయగీతం పాట (7)

రూప: భారతవీరా ఓ భారతవీరా
గ్రూప్: భారతవీరా ఓభారతవీరా
రూప: లేరా మేల్కొనవేరా సోదరా భారతదేశం నీదేరా
గ్రూప్: లేరా మేల్కొనవేరా సోదరా భారతదేశం నీదేరా
రూప: ఓ భారతవీరా
గ్రూప్: ఓ భారతవీరా ఓ భారతవీరా
రూప: స్వతంత్రభానుడు ఉదయించె-స్వతంత్రవాయువు ప్రసరించె
గ్రూప్: స్వతంత్రభానుడు ఉదయించె స్వతంత్రవాయువు ప్రసరించె
రూప: ప్రపంచమంతా ఆబ్బురెత్తినిను పరికిస్తోందీ ఆశ్చర్యముగా
గ్రూప్: ప్రపంచమంతా ఆబ్బురెత్తినిను పరికిస్తోంది ఆశ్చర్యముగా
రూప: భారతవీరా
గ్రూప్: ఓ భారతవీరా ఓ భారతవీరా
రూప: నడుముకట్టి యికముందుకునడిచి నడిపించాలీ దేశాన్ని
గ్రూప్: నడిపించాలీదేశాన్ని నడిపించాలీదేశాన్ని
రూప: వడివడిగాసిరి వర్ధిలజేసి నడిపించాలీదేశాన్ని
గ్రూప్: నడిపించాలి దరిద్రాన్ని నడలించాలి దరిద్రాన్ని
రూప: గంగ యమున గోదావరి కృష్ణానదులు మరలించాలి
గ్రూప్: మహానదులు మరలించాలి-మహానదులు మరలించాలి
రూప: పొంగి సస్యశ్యామలమై భువి బంగారమే పండించాలి



గ్రూప్: బంగారమే పండించాలి-బంగారమే పండించాలి
రూప: భారతవీరా
గ్రూప్: ఓ భారతవీరా ఓ భారతవీరా
రూప: యంత్రాగారపు పొగగొట్టాలు అంతరిక్షమున కందాలి
గ్రూప్: యంత్రాగారపు పొగగొట్టాలు అంతరిక్షమున కందాలి
రూప: అంతులేని వృత్తి వుద్యోగాలు కల్పించాలి
గ్రూప్: అంతులేని వృత్తి వుద్యోగాలు కల్పించాలి
రూప: శాంతిసత్యములె శరణ్యములని యీ జగమంతా చాటాలి
గ్రూప్: యీ జగమంతా చాటించాలి యీ జగమంతా చాటించాలి
రూప: భారతమాతా ప్రపంచమునకు తలమానిక మనిపించాలి
గ్రూప్: భారతమాతా ప్రపంచమునకు తలమానిక మనిపించాలి
భారతమాతా ప్రపంచమునకు తలమానిక మనిపించాలి
అందరు: భారతవీరా ఓ భారతవీరా ఓ భారతవీరా

రూప పాట (8)

కలమాయమయేనా - తలవ్రాతయిదేనా
వలపించుట మురిపించుట మరపించుటకేనా-కలమాయమయేనా
అనురాగసుధాధార వర్షింపనేరా అలరింపనేరా
అనురాగసుధాధార వర్షింపగవేరా అలరింపగనేరా
కొనసాగిన ఆశాలత కృశియించుటకేనా-కలమాయమయేనా
మనసార ప్రేమించుట విలపించుటకేనా తలవంచుటకేనా
వినువీధుల విహరించుట-యిల కూలుటదేనా-కలమాయమయేనా
మునుజేసిన నాపూజల ఫలితాలుయివేనా-కలమాయమయేనా
తలవ్రాతయిదేనా-వలపించుట-మురిపించుట
మరిపించుటకేనా-కలమాయమయేనా

రామదాసు పాట (9)

భయమేలా ఓమనసా భగవంతునిలీలా
భయమేలా ఓమనసా భగవంతునిలీలా-ఇదంతా పరమాత్ముని లీలా

భయమేలా ఓమనసా భగవంతునిలీలా-ఇదంతా పరమాత్మునిలీలా
చీకటివెనుక వెన్నెలరాదా-చీకటివెనుక వెన్నెలరాదా
జీవితమింతేకాదా దీనికి చింతేలా - ఇదంతా పరమాత్మునిలీలా
సంసారజలనిధిలో కష్టసుఖాలు తరంగాలుకావే-ఇదిఎరుంగవాజీవా
శ్రీకృష్ణునినమ్మేవా-ఆకృష్ణుని నమ్మేవా
నీకష్టాలన్నీ పటాపంచలయి కనుపించునుతోవా
నీకష్టాలన్నీ పటాపంచలయి కనుపించునుతోవా
అతడే నడిపించునుతోవా
దిగులేలజీవా కానలేవా భగవంతునిలీలా-ఇదంతా పరమాత్మునిలీలా
భయమేలా ఓమనసా భగవంతునిలీలా-ఇదంతా పరమాత్మునిలీలా
భయమేలా ఓమనసా భగవంతునిలీలా-ఇదంతా పరమాత్మునిలీలా

## అప్పన్న, బంగారి కామిక్ సాంగ్ (10)

**అప్పన్న:** బంగరుబొమ్మా బలేజోరుగా
పదవేపోదామూ పైదేశముచూదాము
బంగరుబొమ్మా బలేజోరుగా
పదవేపోదాము పైదేశముచూదాము

**బంగారి:** పైసా పైసా పైసా పైసా

**అప్పన్న:** హూ

**బంగారి:** పైసాముందు జూపిస్తేను పైనంగతి చూదాము
అప్పుడు లంగరెత్తివేద్దాం-అప్పనమామా ఓ అప్పనమామా

**అప్పన్న:** కలకత్తాపోయి కారులెక్కుదాం-బొంబాయిపోయిబోటు లెక్కుదాం
కలకత్తాపోయి కారులెక్కుదాం-బొంబాయిపోయి బోటులెక్కుదాం
ఢిల్లీవెళ్ళివిమానమెక్కి -ఢిల్లీవిమానమెక్కి
మళ్లీతిరిగి మనవూరొద్దాం బంగరుబొమ్మా

**బంగారి:** దారికర్చుకి దప్పికర్చుకి డబ్బుతయారుచేస్తే
దూరదేశమైనా తెల్లాదొరల దేశమైనా
దూరదేశమైనా తెల్లాదొరల దేశమైనా
దూరదేశమైనా తెల్లాదొరల దేశమైనా
పైసా పైసా పైసా పైసా



**అప్పన్న:** పైసాకేమీ పరవాలేదు-డబ్బంటే మనకిబ్బందిలేదు

**బంగారి:** ఓ...

**అప్పన్న:** ఉన్నపాటున కురిపిస్తాను గలగలగలగలగలాగలా

**బంగారి:** ఏమిటి?

**అప్పన్న:** కాసులు - రూకలు
ఉన్నపాటున కురిపిస్తాను-తాతగారిసొమ్ము మనతాతగారిసొమ్ము

**బంగారి:** తాతగారిసొమ్ముందని నాతోకోతలు కోస్తావేం మామా
కోతలుకోస్తావేం

చేతికిచ్చిమాట్లాడవోయి - చేతికిచ్చి మాట్లాడవోయి
నీతోవస్తా - నినుమురిపిస్తా అప్పనమామా

**అప్పన్న:** బొంగరుబొమ్మా!

**బంగారి:** అప్పన మామా!

**అప్పన్న:** బొమ్మా

**బంగారి:** మామా

## రూప పాట (11)

సాకీ : నా బ్రతుకింతేనా-ఈ బ్రతుకింతేనా-నా బ్రతుకింతేనా

సాంగ్ : నా జీవితమంతా తీరనికన్నీరేనా
ఇంటింటను దీపావళి మా యింటికిలేదా-అభాగ్యమురావా
కనిపెంచిన మాతండ్రి కనుపించకపోయే
కనికారమింతలేక తనదారినిపోయె సోదరి నను విడిపోయె
మనసారవలచి వలపించిన ప్రియుడిటులాయె
మనోహరుడిటులాయె

ఇంటింటను దీపావళి మాయింటికిలేదా - ఆభాగ్యమురాదా
సిరిని వదలెచాడో చెల్లాచెదరాయె
నెరనమ్మినవారంతా ఏకాకిజేసిపోయె
కొరగాని బ్రతుకాయె మనసువ్యాకులమాయె
పరితాపము మితిమీరి లోకమంధకారమాయె
ఇపుడెవ్వరు మొరవినువారున్నారు జగాన
కృపజూపెడువారు అకటా లేరొకరైనా
విపరీతమైనలోకము నేనేమనుదాన ఎటులేమనుదానా
ఇంటింటను దీపావళి మాయింటికి లేదా ఆభాగ్యమురాదా
ఇంటింటను దీపావళి మాయింటికిలేదా - ఆభాగ్యమురాదా

★

## ★ సాంకేతిక నిపుణులు ★

కెమేరా : యం. మస్తాన్, వేదాంతం చిదానందం
సౌండు : కె. రామచంద్రయ్యర్, కె. ఆర్. రామస్వామి
కూర్పు : ఆర్. రాజగోపాల్
కళ : ప్రసాద్
స్టిల్సు : ఆర్. పి. సారథి
మేకప్ : ఎం రామస్వామి, ఆర్. రంగస్వామి
డ్రెస్ : పి. పొన్నుస్వామి
ప్రొడక్షన్ మేనేజరు : కె. బాలాజీ
అసోసియేట్ డైరెక్టర్ : గాదిరాజు కేశవరావు
కథ, మాటలు, పాటలు : సదాశివబ్రహ్మం
డైరెక్షన్ : వేదాంతం రాఘవయ్య
నిర్మాత : వి. యల్. నరసు

## ★ సహాయకులు ★

డైరెక్షన్ : అబ్బూరి శ్రీరామమూర్తి
కెమేరా : సి. డామినిక్, టి వి. సుబ్రహ్మణ్యం, ఆర్. జగదీష్
సౌండు : ఎ. జగన్నాథన్, ఎస్. వి. వేషన్. ఎ. పి. ఆర్ముగం
కూర్పు : బి. గోపాల్
మేకప్ : ఎస్. ఆర్. దేవ్, ఎం. సుందరం
డ్రెస్ : దావూద్
స్టిల్సు : యన్. కణ్ణప్పన్
ప్రొడక్షన్ : ఎస్. రామమూర్తి
ఆర్టు : సి. నారాయణ



నరసు
స్టూడియోస్

# భలేరాముడు